


ఉషోదయం కాకుండా లేచిన ఉష పనులన్నీ అస్తవ్యస్తంగానే చేస్తూంది. అలసకు లగ్నత, యిష్టము లేకపోతే అంతేమరి. ప్రతి పనీ తానెందుకు చేయాలి? ఎవరికోసం? పరిపూర్ణమైన ప్రతిఫల మేమిటి? తనవారు తనకు చేస్తున్న నిర్వాకానికి యివన్నీ చేయాలా? సహృదయంతో, అనురాగపూరిత హృదయంతో. నిష్కల్మష-నిర్మల ప్రేమను అందించలేనివారికి లేచేసరికి-ఏమి చూసుకుని యివన్నీ అమర్చిపెట్టాలి? అర్ధాంగినైనంతమాత్రాన-వారు నిర్వర్తించని ధర్మాన్ని-తను మాత్రం ఎందుకు నిర్వర్తించాలి? యిటువంటి ప్రశ్న పరంపరలు మనసులో మెదలుతూ వుంటే సక్రమంగా నిర్వర్తించే కార్యా లేముంటాయ్?

ప్రతి పనిలోనూ యేదో వెలితి కన పడుతూనే ఉంది. ఏది ముందో – ఏది వెనుకో తెలియడం లేదు. స్థిమితంగా వుంటేకదా – పాపము – 'స్థిరచిత్తంతో గృహిణి చేయవలసిన భాధ్యతలు నెర వేర్చటానికి :

ఏపని చేయాలో తెలియక – వంట యింట్లో రగిలే పొయ్యివంక చూస్తూ పూర్వస్మృతులను తలచుకుంటూ కను దోయినుండి – భాష్పాలు రాలుస్తూ వుండి పోయింది. కన్నీరు పెట్టుకుంటున్నట్లు కూడా గుర్తించలేకపోయింది. అపును మరి – ఎలా గుర్తించగలదు ? ఆమె నయనాలు యెప్పుడూ కన్నీటినే యెరు గవు. కళకళ లాడే కాటుక కన్ను లతో – మిలమిల మెరిసే కనురెప్పలతో అనుక్షణము లేడిపిల్లలా తిరి ది. అటు వంటి ఉష కూడా కన్నీరుపెట్టక తప్ప లేదు.

పొయ్యినుండి వెడలే పొగ గమనాన్ని తిలకిస్తూంది. ఆ పొగ చేతి కందదు కాని చూడగలం. దానికి గూడా ఒక పరిమితి వుంది. కాని గమ్యస్థానాన్ని గమనించలేము. ఆ పొగ మూల మెక్కడో ? ఎగసిపోయే దెక్కడికో ? కాని, తాను పుట్టినింటిని వదలి అంతు లేని ఆశలతో యిక్కడకు చేరింది. తా నాశించినదానికన్న, మిన్నగా తన్మ యురాలైంది. గతస్మృతులు స్మృతి పథంలో మెదిలినప్పుడల్లా – కొంతకాలం వృధా చేశానేమో అని బాధపడేది. అను భవించవలసిన అనురాగ స్రవంతికి – ఆనకట్ట వుంటుం దని ఊహించలేక పోయానని చింతించింది.

రవి లేచి స్నానానికి వెళ్ళాడు. ఖాళీగా వున్న గదిని చూచి ఉషను తలచుకుంటూ బయటపడ్డాడు వివాహా నికి పూర్వం తన తల్లి తనకు అన్నీ అమర్చిపెట్టేది. తర్వాత ఉష ఆ భాధ్య తలను స్వీకరించింది. ఆఖరుకు, తన అవసరా-ను మర్చి – ఉష కేమి కావాలో గుర్తించి – అడుగకపోయినా, వద్దన్నా బ్రతిమాలి అమర్చిపెట్టేవాడు రవి. వద్దంటూవున్నా, ఒక ముద్దు పెట్టు కొని – 'తీసుకో – ఉషా' అంటే అతని కళ్ళలోకి చిలిపిగా చూస్తూ చేతుం దా చేది.

అన్యమనస్కుడై వెళ్తున్న భర్త వంక చూసింది ఉష. మన సెక్కడ వున్నా, ఆ చూపుల ఆకర్షణకు అల వాటుపడ్డ రవి ఉష కేసి చూశాడు. ఇద్దరూ క్షణకాలం పరస్పరం చూసు కుంటూ ఉండిపోయారు. భర్తను అర్థం చేసుకోలేదు ఉష. భార్య ఆవేదనను, నిర్లిప్తతను రవి గ్రహించలేకపోతు న్నాడు. ఉష మాటలకు నోచుకోలేక పోయాడు.

భర్త ముఖాన్ని చూస్తుంటే ఉష తన అభిప్రాయాన్ని పూర్తిగా సమర్థించు కోలేక పోతూంది. మనసులోని అభి

ప్రాయాలని - ప్రతిబింబించే - డైరీని చదువుతూంటే తల తిరిగినట్లవుతూంది. కళ్ళనుండి కన్నీటి ప్రవాహం సతతం వెల్లువలా ప్రవహిస్తున్నది. మనస్సు కల్లోలిత సాగర మయింది.

వారి చిరంజీవి మినహా యింట్లో వుండే యిద్దరూ ఎవ రెవరికోసం ఎందు కుంటున్నారా అన్నట్టు ప్రవర్తిస్తున్నారు. ఇద్దరూ మూగజీవులే.

రవి భోజనం చేయకుండానే బయట పడ్డాడు. ఉష పూర్వం యింట్లో వంట రిగా వున్నా, క్షణం తీరిక లేకుండా - విసుగు లేకుండా గడిపేది. ఏపనీ లేక పోతే భర్త ఫోటోవంక చూస్తూ అనుభ వించిన మధురాతి మధురమైన క్షణా లను తలచుకుంటూ, ఆనాటి రాత్రి ప్రోగ్రాం వేసుకొనేది. జీవితంలో యెన్నో పగళ్లు క్షణాలుగాను, రాత్రులు అరక్షణాలుగాను దొర్లిపోయాయి. కాని యిప్పుడు ప్రతి క్షణం యొక యుగంగా వుంది. ఎందుకు జీవిస్తున్నానా అని కుమిలి - కుమిలి పాపోతోంది. ఒక్కొక్క సారి అసలా డైరీ యెందుకు చూశానా?' అని పశ్చాత్తాప పడుతోంది. అది తన కంట పడకపోతే తన కిటువంటి భరింప రాని రోజులతో గడపనవసరం లేకుండా పోయేది. స్వర్గతుల్యమైన తన జీవి తంలో యింత అగాధం యేర్పడేది కాదు. విషయం తెలియనప్పుడు విచ లిత హృదయంతో. జీవితంమీద విరక్తి యేర్పడదు. తెలిసుండీ దరి చేరలేక పోతూంది తను. కాని ఒకవైపు మమ తతో నిండిన మనసు, అనురాగంతో మాట్లాడమని మారాం చేస్తోంది. సరి పాళ్ళతో, అనురాగం అనుమానంతో మనస్సు డోలలాడసాగింది. వాటి మధ్య జరి సంఘర్షణతో విచలిత అవు తూంది. ఒక కంటిపాపలో భర్తరూపం రెండవ కంటిపాపలో రూపురేఖలు తెలియని శ్రీదేవి రూపం మెదలు తున్నాయ్. తన స్థానాన్ని ఆక్రమించిన ఆ శ్రీదేవి యెంతటి అదృష్టవంతురాలు అని భావించినా - తానొక స్త్రీ అయి కూడా మారొకరికి అన్యాయం చేస్తున్న శ్రీదేవి కారణంగా ప్రాప్తించిన దుర దృష్టాన్ని తలచుకుని చింతించని క్షణం లేదు. తానేవిధంగా భర్తకు సంతృప్తి గలిగించలేకపోయిందో అర్థం కాలేదు. సంతృప్తి కలిగే విధంగా తన నుపయో గించుకోవచ్చును కదా! తనేవిషయం లోను అభ్యంతరం చెప్పేదికాదు. పోనీ, భర్త కేవలం కామపిపాసాసక్తుడుకాదు. ఆ భావన రాగానే ఎంత బాధనుభవిస్నా తొలిరేయి స్మృతి, స్మృతిపథంలో తారట్లాడసాగింది.

* * *

సర్దుమణిగేసరికి 11 గంటలయింది. దరిచేరేసరికి అర నిముషం పట్టింది. ఎంతో చనువుగా లాలించాడు రవి. 'ఉష కలయికతో రవి భావిజీవితానికి

వెలుగు కదూ' అని పరిహసించాడు. ఎన్నో కబుర్లు చెప్పాడు. ప్రతి అక్షరం ఆణిముత్యాలై తన మనోఫలకంమీద చెరగనిముద్ర వేశాయి.

అచేతనయై, కళ్ళప్పగించి, భర్త చెప్పే విషయాలు ఉత్సాహపూరితంగా ఆలకించసాగింది. భర్త మనస్సులో శారీరక సౌఖ్యాన్ని వాంఛించని, ఆతృత లేమికి, మనో నిగ్రహాన్ని మెచ్చుకో లేకుండా వుండలేక పోయింది. మధుర సంభాషణా స్రవంతిలో కాలగమనాన్ని గమనించలేదు.

"ఉషా నీ నుండి నే నొకటి కోరుతు న్నాను, క్షమించు. యిప్పటివరకు నేను చెప్పబోయే విషయం నీ వూహించని కోరిక. ఆశ్చర్యపడవచ్చు కూడా. 'అర్ధాంగి నుంచి ఆశించే అనురాగం అంటే యిదేనా?' అని చులకనభావాన్ని ఏర్పరచుకోకు. అర్థగమంటావా?" అని ప్రశ్నించాడు. బలీయమైన కోరికతో, అడగబోయే దేమిటా అని, వూహించు కుంటూ, భర్త చేతిని తన చేతిలోకి తీసు కుంటూ — తననుంచి ఏది ఆశించినా, తప్పక తీరుస్తాననే మృదు మధుర స్వరంతో అవనత వదనయై చెప్పింది. తన నేత్రద్వయంనుండి రెండు స్ఖ లిత బాష్పాలు పాన్పుపై బడినాయి. చలించిన హృదయంతో రవి చుబుకాన్ని పైకెత్తి 'అదేమిటి ఉషా?' అనికన్నీరు తుడుస్తూంటే, వాక్యాన్ని పూర్తిచేయ నీయకుండానే భర్త విశాలహృదయంపై వాలిపోయింది. రవి హృదయంలోని భావాలను, తన శిరస్సు గ్రహించడానికి ప్రయత్నిస్తోంది. 'ముచ్చటగా, మురి పెంగా మీరు నా నుంచి మీ కోర్కెలను నెరవేర్చుకోవాలి గాని — మీరు నన్ను అర్థిస్తున్నట్లు అడగడం నాకు...' యింక మాట్లాడలేక పోయింది.

కన్నీటిని తుడిచి ముంగురులు సర్ది — 'ఉషా — జీవితాంతం. ప్రతిపూటా నాకు చేయవలసిన కార్యక్రమం అది. ఏమాత్రం విసుగుగా ప్రవర్తించినా ఆ సమయం నాకు చాలా బాధ కలిగిస్తుంది. కొత్తలో బాగానే వుంటుంది. యీ రోజు వరకు మా అమ్మ నాకు అన్నం కలిపి ముద్దలుచేసి తినిపించింది. పసిపిల్లవా డైనా చిట్టి వ్రేళ్ళతో అన్నం చిందర వందర చేయగలడుగాని నేనుమాత్రం అదీ చేయలేను. అందుకనే మనకు పంక్తిభోజనం జరుగలేదు.' అని కళ్ళ ల్లోకి చూశాడు.

'మీకు అనుదినం ఆనందాన్ని అందించడంకన్నా ఆనందం నాకే ముం దండీ,' అంది తను.

పరస్పర హృదయాన్వేషణా, సంభా షణా స్రవంతిలో సర్వాన్నీ మరిచి; భర్త హృదయంపై శిరస్సు నాన్చుకొని సుషుప్తి నొందింది. తీయని కలలు కంటూ. మనసులు విప్పుకుని, మమతలు నిండిన హృదయాలతో ఒకరినొకరు

అర్ధం చేసుకుంటున్నారు. రవి మేలుకొని యున్నాడు. హృదయంపై పవళించిన ముగ్ధమోహన స్వరూపిణి అయిన ఉషను చూస్తూ చిరుహాస్యం పెదవులపై లాస్యం చేసింది. కాని వారి మిగతా కార్యక్రమాలకు రాత్రి చాలా చిన్నదైపోయింది. టైము చూస్తే ఉషోదయానికి ఒకగంట మాత్రమే టైముంది. అయినా నిర్మల హృదయంతో, నిశ్చలముగా తన వక్షస్థలిపై నిద్రిస్తున్న భార్యని లేపడానికి రవికి మనసొప్పలేదు – ఎన్ని మధురమైన కలలు కంటున్నదో అని.

బయటనుంచి 'ఉషా' అన్న పిలుపు వినిపించింది. ఆకంఠం యెవరిదో గుర్తుపట్టాడు రవి. చిరునవ్వు నవ్వుకుని. ఉషఃకాంతులీనుతున్న చెక్కిళ్ళపై చేయి ఆన్చి. 'ఉషా' అంటూ లేపాడు. ఆమెనసలు లేపబుద్ధికాలేదు. అయినాతప్పదు. మేల్కొన్న ఉష, భర్త కనులవంక చూస్తూ, రాత్రి అసలు భర్త నిద్రపోలేదని అనుకున్నది. రాత్రి జరిగిన సంఘటనలు జ్ఞప్తికిరాగా ఒడలు జలదరించింది. చేయరాని అపచార మేదో చేసినట్లు, క్షమించ మని, దీనవదనయై భర్త కళ్ళల్లోకి చూసింది. 'నన్ను లేపనైనా లేదేమండీ,' అని ప్రశ్నించింది తల వంచుకొని.

'లేపానుగా' అన్నాడు.

'ఇప్పుడు కాదండి.'

'ఎందుకు.'

ఆ మాట కేమని సమాధానంచెప్పాలో తెలియక భర్త అక్కున వాలిపోయింది. 'యిది నా ప్రథమ తప్పిదం. క్షమిస్తారు కదూ. మీ హృదయంపై చేరేసరికి నిద్ర మెలకువ రాలేదు. బహుశా యే దంపతులకిలా జరిగివుండదు,' అనిచెప్పింది.

'ఇదొక చిరస్మరణీయ అనుభూతి. దాని కేమిగాని నా నుండి నీ వేమి కోరుతున్నావు?' అని అడిగాడు రవి.

'పరిపూర్ణమైన అనురాగం'

'పరిపూర్ణతకు పరిమితి నీ కెలా తెలుస్తుంది.'

'తృప్తి – నమ్మకం;' తుర్రుమంది.

* * *

ఇన్నాళ్ళూ ఆ రెండు పదాలకూ విలువ, అర్ధం కలిగివున్నాయి. తనకు అందుతూన్నది. అనుభవిస్తున్నది పరిపూర్ణ మనుకున్నది. భ్రమ అని తెల్సుకొనే సరికి వణికిపోయింది. పెరటిలో వెన్నెలను చూచి, పెరటిలోకి వచ్చి పూర్ణ చంద్రబింబాన్ని చూస్తూకూర్చుంది. అటుచూస్తూ, తన మనోపథంలోని అనుమాన మేఘాలనుంచి దూరమయింది. యెన్నాళ్ళకాపురంచేసి నాభర్త యొక్క ముఖబింబంలోని ఆకర్షణలను అనుభవించాలనే యింకాచక్షువులు కోరుతున్నాయి. అసలు తన భర్త కాపేరు సార్ధకనామంకాదనిపించింది. తనభర్త సాన్నిధ్యంలో – చంద్రునికికూడా లేని శీతలకిరణ సముదాయాన్ని రుచి చూడగలిగింది తా నొక చకోరియై.

కాని కొన్నాళ్ళనుంచి కొరగాని రోజులు గడుపుతోంది. భర్తలో కూడా మార్పులను గమనిస్తోంది. తన నింకా భ్రమింపచేయడానికా అనుకుంది. ప్రతి పూటా తను, తినిపించవలసిన భర్త, అసలు బయటనైనా కనీసం ఒక ముద్దయినా తింటున్నాడా అనే అనుమానం కలిగించింది — భర్తను చూస్తే. అర్ధాంగి అయివుండీ కూడా తనెందుకు అన్నం పెట్టలేక పోతూంది. ముఖాముఖీని భర్తను అడిగి అనుమాన నివృత్తిని చేసుకొనే ధైర్యంలేదు. అడగడానికి కూడా మనస్కరించనంతగా అసహ్యం పేరుకుపోయింది తనలో. అయినా అనురాగం చవిచూచిన హృదయం కృతజ్ఞతతో, ప్రోత్సహించింది. ఒకరోజున, "మీరసలు బయటైనా భోంచేస్తున్నారా?" అనిప్రశ్నించకుండా ఉండలేకపోయింది.

కొద్దిరోజులుగా భార్యమాటలకు నోచుకోని రవి, హఠాత్తుగా యీ ప్రశ్న విని "ఉషా! మనుష్యుల నైజం తెల్సిందీ భిన్నంగా ప్రవర్తిస్తూ బాగోగులను గురించి ప్రశ్నించేవారికి ఏమని సమాధానం చెప్పాలో నాకు తెలియదు. ఐనా నీవుకూడా తింటున్నట్లు నాకుతోచదు. ఇకనైనా ఒంటరిగా తినడానికి అలవాటు పడు ఉషా! అని లేవబోయాడు.

నేత్రాలలో నీరు తిరుగుగా — "మీ సాంగత్యాన్ని నోచుకున్న ఆమె మీ తిండిగురించి నాహూదిరిగా ప్రశ్నించదను..." గొంతు పెగలలేదు. కన్నీటి ముఖం భర్తకు చూపకూడ దనుకుని — గదిలోకిపోయి తలుపు గడియవేసుకుంది.

భార్యమాటలను చాలాసేపు మననం చేసుకున్నాడు. 'యిది కలకాదు కదా! మాట్లాడేది ఉషయేనా! తమ దాంపత్యాని కేదైనా అనుమానపిశాచ మావహించిందా!' అనుకున్నాడు. యిప్పటికీ భార్య మనస్సును గుర్తించగలిగాడు. హృదయేశ్వరికి తన హృదయం విప్పి చెప్పే అవకాశం లభించలేదు. అనుమాన, అనురాగపూరిత హృదయంతో ప్రశ్నించింది ఉష. ఏ విధంగా నచ్చచెప్పాలో, అసలు అనుమానానికి కారణమేమిటో తెలియడం లేదు. డాక్టరయిన తనకు ఆడవాళ్ళు యెక్కువగా తెలిసి వుండుట వల్లనా? ఇన్నాళ్ళు లేనిది యిప్పు డెందుకు కలగాలి? హృదయాలను ద్వేషపూరిత మొనర్చి యీ అనుమాన దావానలాన్ని ఏ విధంగా ఆర్పాలి? సతమతమై కృశించి పోసాగాడు.

* * *

తనను చూడవచ్చిన సంధ్యతో, కబుర్లు చెబుతూ సాయంత్రం షికారుకు వెళ్దామా అంది ఉష. ఆ మాటకు విస్మయం చెందింది సంధ్య. తనొకసారి అటువంటి ప్రపోజలు పెడితే, 'భర్త వస్తేనేగాని రానని చెప్పిన ఉషయేనా యీమె?' అనుకుంది. 'నీవు వచ్చావని వారిని వదలి రమ్మంటావా' అన్న

ఉషేనా యీమె! రవిప్రసక్తి తెచ్చినప్పుడల్లా, ముభావంగా యుండటం, ఆఖరికి, యీ మాట లనడం రవి వుత్తరంలోని విషయాలను సమర్థించాయి. నిజమనిపించాయి సంధ్యకు. ఉష-సంధ్య చిన్నతనంనుంచీ వివాహ మయ్యేనరకు అరమరిక లేకుండా తిరిగారు. వారిద్దరి శరీరాలూ వేరు గనక, యిద్దరూ యిరువురి భర్తల మనస్సును మథించి మనసారా వారి హృదయాలను ఆకట్టుకోవాలి కనుక, వారిద్దరికీ రెండు మనసులను విడిగా ప్రసాదించాడేమో ఏకైక ప్రభువు.

'ఉషా! నీవు చాలా అదృష్టవంతురాలవు. నీ చిలిపితనానికి తగ్గట్టు అల్లరి అబ్బాయి దొరికాడు,' అన్న సంధ్య మాటలకు ప్రత్యుత్తరంగా ఉషకందోయి నుండి అప్రయత్నంగా రెండు అశ్రు బిందువులు రాలాయి. అది చూచిన సంధ్య - 'ఉషా నీవు పూర్తిగా పొరబడుతున్నా వనుకుంటాను. మీ శ్రీవారు అటువంటివారు మాత్రం కాదు. పెండ్లికి పూర్వం యెవరినైనా ప్రేమించి యుండవచ్చు,' అంది.

"సంధ్యా! నీవు చెప్పినట్లు అనుకుందునుగాని, నే చూచిన దీ సంవత్సరం డైరీయే," అందిఉష- సమర్థించుకుంటూ.

అంతలో రవి హాలులో ప్రవేశించి, వా రిరువురను చూసి-భార్య వడిలో యున్న చిరంజీవి నుద్దేశించి "హల్లో మాస్టర్ రవీ" అని పిల్చాడు. తల్లివంక చూసి మెదలకుండా కూర్చున్నాడు. వర్ణింపలేని మనోవ్యధను-బహిర్గతం కానీయకుండా, సంధ్యను పలుకరించి గదిలోకి వెళ్ళిపోయాడు రవి. అక్కడ ఉండటం యిష్టంలేక, 'యిప్పుడే వస్తా' నంటూ అక్కడనుంచి వెళ్ళిపోయింది ఉష. పరిసితిని అర్థంచేసుకుని, రవి గదిలో అడుగిడబోయి అకస్మాత్తుగా ఆగిపోయింది సంధ్య.

భార్యా పుత్రుల రెండు ఫొటోలు చెంప కాన్చుకుని, రెండు కన్నీటి బొట్లు విడుస్తూ టేబులుపైన పెట్టాడు.

సంధ్య పలకరింపుతో కళ్ళు తుడుచుకున్నాడు. 'కట్టుకున్న భార్యచేతనే కాక, కన్న కొడుకుచేతకూడా తిరస్కరింపబడ్డా' నని అతని కన్నీటికి భాష్యం. ఏవిధంగా సంభాషణ ప్రారంభించాలో సంధ్యకు పాలుపోలేదు. ఉష పిలుపుతో గదిబయటకు వచ్చింది.

* * *

సంధ్య నిర్గమనంతో, నిశ్శబ్దంతో పాటు నిశీథం ఆవరించింది ఆ గదిలో. వెన్నెల గాత్రులు వెలవెలబోతున్నాయి. భార్యాభర్తల హృదయాలలో అశాంతి పూర్తిగా అలుముకుంది. తన మనసును విప్పిచెప్పుకొనే అవకాశం ఉష యివ్వడంలేదు. అపరాధాన్ని అగమ్యం చేసి, ఊరడింపుకోసం ఏదో సంజాయిషీ చెప్తాడని ఉష ఊహ.

* * *

సాధారణంగా అవివాహితులు మనసులతో ప్రతి పవిత్ర మధుర భావాలను సరదాగా డైరీలలో మాటలుగా రూపొందించి సంతృప్తిచెందడానికి అలవాటు పడతారు. అదొక అనిర్వచనీయ ఆనందానుభూతి. భవిష్యత్తును వర్తమానంగా వూహించుకుంటూ ఊహాపథంలో విహరిస్తూ మనస్సుకు ఉల్లాసం కలుగచేసుకుంటారు. వివాహానంతరం గతాన్ని వర్తమానంతో సరిపోల్చుకుంటూ, అనుభవపూర్వక సత్యాలను డైరీలలో చిత్రించుకుంటారు. వాటిని వారివరకే పరిమితం చేసుకుంటారు చాలామంది.

* * *

ఒకరోజు రవి హాస్పటలుకు వెళ్ళబోతూండగా సంధ్యవద్దనుండి ఒక 'ఎక్స్‌ప్రెస్ డెలివరీ' లెటరు వచ్చింది. ఆత్రంగా దానిని చించి చదువసాగాడు. ఉష హాలులోనే కూర్చుని వుంది. ఉత్తరం సాంతంగా చదివి, కుర్చీలో కూర్చుని 'శ్రీదేవి' ఎవరా ?— అని ఆలోచించసాగాడు. విద్యార్థి దశనుంచి యిప్పటివరకు తన పరిచయస్తులనందరిని ఒకరొకరినిగా జ్ఞప్తికి తెచ్చుకోసాగాడు. తన పరిచయ పరిధిలో యెప్పుడూ యెక్కడా "శ్రీదేవి" అనే ఆమె తటస్థపడలేదు. అటువంటప్పుడు ఆ 'శ్రీదేవి'తో తనకు సంబంధం వున్నట్లు – ఉష – యే విధంగా అపోహపడిందో అర్థం కాలేదు. ఉష మనోపథంలో విషవలయాన్ని సృష్టించిన యీ నూతన అదృశ్య శ్రీదేవి ఎవరా ? శ్రీదేవి ... ఎవరీ శ్రీదేవి ? ఒకవేళ గిట్టనివా రెవరైనా ...? అయినా ఉష ఆధారాలు లేకుండా గ్రుడ్డిగా నమ్మిందా?

ఎంతసేపటికీ తన మస్తిష్కంలోకి ఆ మగువ ప్రతిరూపం మసక మసకగానైనా మెదలకపోయేసరికి తన గదిలోకి పోయి గత పదిసంవత్సరాల డైరీలను ముందర వేసుకుని ఒక్కొక్క పేజీ తిరగవేయసాగాడు.

ఆ డైరీ తన పందొమ్మిదవ సంవత్సరంలోనిది. ఆ రాత్రి పౌర్ణమి. ఎంత బలవంతంగా ప్రయత్నించినా, కనులు మూసుకున్నా, మనస్సు స్వేచ్ఛగా విహరించాలని కోరుకుంది. కారణం తనంతట తాను, వెన్నెల మూగగా బోధిస్తూంటే గుర్తించగలిగాడు. చిరునవ్వు నవ్వుకున్నాడు. రెండుమూడు వాక్యాలు చదివేసరికి పెదాలమీద చిరునవ్వు పలకరించి, తెరమరుగై, నేత్రాలలోని బాష్పాలుగా మారిపోయాయి. ఆ శ్రీదేవి ఎవరో గుర్తించగలిగాడు. శ్రీదేవితోటి మృదుమధురస్వప్నాలు తన కలంలోంచి డైరీలో సువర్ణాక్షరాలుగా ప్రతిబింబించి, ప్రతి పేజీలోనూ నిండిపోయాయి.

'ఉష యీ డైరీలను చూసివుండాలి' అనే స్థిర నిర్ణయానికి వచ్చాడు రవి. ఉష నిరాకరించినా, బలిమినైనా యదార్థాన్ని వున్నదివున్నట్లుగా చెప్పాలి.

లేకపోతే తన జీవితం అంధకార బంధురమే. 'ఉషఃప్రభలు లేకుండా రవి ఉదయించలేడు. తన జీవితంలో అంతటి ప్రముఖస్థానాన్ని ఉష సంపాదించుకోడానికి తానే కారణభూతుడు.

"ఉషా" అని రెట్టించిన అనురాగంతో రవి పిల్చేసరికి, మంత్రముగ్ధయై తాను పోగొట్టుకొన్న పెన్నిధిని తిరిగి పొందుతున్నాననే అమందానంద కందళిత హృదయారవిందయై, అనుకోకుండా, సంకల్ప వికల్పాల విరాగ భావాలతో, యంత్రంలా, అప్రయత్నంగా రవి చెంత చేరింది ఉష. సంభ్రమాశ్చర్యాలు ఆవరించిన రవి—సరసలాలిత్యంతో. సరసన చేరి 'ఉషా' అంటూ గాద్గిక స్వరంతో పిలుస్తూ తన కౌగిలిలోకి చేర్చుకున్నాడు. అస్వతంత్రురాలైన ఉష—కొన్నాళ్ళనుంచీ మరుగున పడిపోయిన మకరందాన్ని మనసారా ఆస్వాదించగలిగింది. తన మనసులోని అనుమాన మేఘాలు రవి పరిష్వంగంతో పటాపంచలై పోసాగాయి. యిదంతా గమనిస్తున్న రవి—తన రెండు చేతులతో ఉష వదనాన్ని పైకెత్తి "చూశావా ఉషా! నేనంటే నీకెంత అనురాగమో! ఈ అనురాగానికి అడ్డుతెరగా నిల్చిన అనుమానం...... ఉషా! నా కళ్ళలోకి చూడు. నా కళ్ళలోని భావాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నించు. నాకు కావలసినదల్లా నా ఉష నాకు దక్కాలి. నీలో చెలరేగిన ఆందోళనకు నాందీ ఏమిటో అర్థం చేసుకోలేకపోయాను నా మాటమీద నమ్మకం లేకుండా పోతుందని కలలోనైనా అనుకోలేదు ఉషా!"

ఈ మాటలు విన్న ఉష కన్నుల నుండి కట్టలు త్రెంచుకుని కన్నీరు మున్నీరై ప్రవహించసాగింది. ఆ సజల నేత్రాలను చూడలేక కళ్ళు మూసుకున్నాడు బాధగా. రవి కళ్ళనుండి రెండశ్రువులు రాలాయి సానుభూతిసూచకంగా.

ఉష మృదుల హస్తాలు రవి కన్నులను చేరాయి. ఆ చేతులను తన చేతులలోకి తీసుకుంటూ ఆప్యాయత నిండిన హృదయంతో— "ఉషా యింతటి విడదీయని అనురాగబంధంతో బంధించబడిన మన యిద్దరి జీవితంలో. పరిస్థితుల కారణంగా మన మీ స్థితికి వచ్చాం. మాటలతో నీ అనుమాన నివృత్తి చేయాలనే తలంపు నాకు లేదు. నా మనస్సు ప్రతిబింబించే డైరీలు అన్నీ టేబులుపై వున్నాయి. స్థిరచిత్తంతో పరిశీలించి ఆ శ్రీదేవి ఎవరో తెలుసుకోడానికి ప్రయత్నించి, నాకు దూరం అవుతున్నాననే దురూహను నీలోనుంచి దూరం చేయి. యింతకన్నా అర్ధాంగివైన నిన్ను నే నర్థించలేను. మాటలను మాధుర్యంతో నింపి మాట్లాడనూ వచ్చు; విషపూరితంగానూ మాట్లాడవచ్చు. వాటిలోని సత్యాసత్యాలను సమగ్రంగా నీవు అర్థంచేసుకోలేక పోవచ్చు. కారణం నీలో రేగిన

అవోహో, అనుమానాలు," అనిముగిస్తూ తన కౌగిలిలోకి చేర్చుకున్నాడు ఉషను మరింత రవి. క్షణకాలం వా రిరువురూ, తరు లతా నికుంజా లయ్యారు.

"ఉషా! వస్తాను. నా భవిష్యత్తు భగవంతునిమీద ఆధారపడలేదు ఉషా! ఒక అభిప్రాయానికి వచ్చి నీ భర్తకు భవిష్యత్తును ప్రసాదించమని కోరుతు న్నాను," అంటూ రవి బయటికెళ్ళాడు.

స్వర్గధామంనుంచి వెలువడిన ఉష, భర్త నిర్గమనంతో నిశ్చేష్టురాలై, మతి పోయి క్షణంక్రితం జరిగిన సంఘటన లను స్ఫురణకు తెచ్చుకొని, సోఫాలో కూలబడి, చంటిపిల్లలా వెక్కి వెక్కి ఏడ్వసాగింది. ఓదార్చేవా రెవరూ లేరు; ఇంతవరకు ఒకస్థాయికి తీసుకువెళ్ళిన భర్త గమ్యం చేర్చకుండా వెళ్ళిపోవడం మరీ బాధాకరంగా తోచింది ఉషకు. భర్తతో అనుభవించిన మధురక్షణాలు బాష్పకణాలై ఒకటొకటిగా కనులవెంట జలాజలా రాలసాగాయి. యీ మూడేండ్ల దాంపత్యంలోని ప్రతిక్షణం. స్పర్శలోనూ స్మృతిలోనూ మధురంగా ఆనందించింది.

అలసిపోయిన కం దో యి లో ని కన్నీరు యింకిపోయేసరికి, అనుమా నం, అసూయ యథాస్థితికి జేరుకున్నయి. అబలగా మారిన ఉష ఒక నిర్ణయానికి వచ్చి, రవిగదిలో టేబులుపై నున్న డైరీల పేజీలలో ప్రతి అక్షరంలో మరు గున వున్న అర్థం అవగతం చేసుకో డానికి ప్రయత్నించ సాగింది. కొంత సేపటికి ఒక రూపకల్పన చేసుకోగల్గింది.

"బాహు బంధాల కట్టడి మధ్య చిలి పిగా అల్లరిచేసే రెండు తెల్ల కలువల బోలు నేత్రద్వయం, విశాల వక్షస్థలం, సువిశాలమై, ప్రశాంతమై, శరజ్జ్యోత్స్న లకు రజితభ్రాంతిని కల్పిస్తూ, చిరుగాలు లకు, పిల్లకెరటాల మృదంగనిస్వనంతో నిండిన సరస్సులో ఒకజంట కేళీ వినో దంలో ఓలలాడ సాగారు. తెల్ల కలు వలజంట అందం రెట్టింపుగా కంటి కింపై సొబగులీయసాగింది. సరస్సు నూత్నో త్సాహంతో కల్లోలితసాగర మైంది. ఉప్పొంగిన జలతరంగాల తాకిడిలో జల జాలు రెండూ ఒకటిగా అయి తన్మయ తలో మునిగిపోయాయి. ఆనందం అనుభవైకమై దివ్యానుభూతి అయింది."

అబ్బ! యెంతటి మధురసాభరితా లీ వచనాలు! అమృతంకన్నా తీయందనాలై జీవితాలకు ధన్యత కలిగించగలిగాయి. అక్షరలక్షల విలువచేసే భావాన్ప్రవాహం తనభర్త లేఖినినుంచి వెలువడ్డాయ్. అందుకే తా నంతటి దివ్యానందాన్ని పొందగలిగింది. రమ్యమైన రవి రసికత తననెంతో ఆనందింపచేయగల్గింది. పరి పూర్ణమైన ఆనంద మనుభవింపగలిగింది.

ఊహాపథంలో అసూయా, శ్రీదేవి ప్రవేశంతో అనుభవించిన ఆ నం ద ం అసంపూర్ణమై – అనుమాన భావాలతో డైరీపేజీలు యింకా వెనుకకు త్రిప్పు



కుంటూ పోసాగింది. ప్రతిపేజీలోనూ ప్రత్యక్షమవుతున్న మూడక్షరముల శ్రీదేవి క్షణక్షణం తనలో యీర్ష్యాసూయల ప్రజ్వలింపజేస్తోంది. "ఆ శ్రీదేవి తనే ఐవుంటే..." అనిపించేసరికి — దేనికైనా పెట్టిపుట్టాలనే నైరాశ్యం ఆవరించింది.

ఒకడైరీ ఒకపేజీ చదువుతూండేసరికి తనెక్కడున్నదీ మరచిపోయింది. మనస్సులోని అనిర్వచనీయ శక్తి యేదో తనను భారహీనస్థితిలోకి తీసుకుని పోయింది. తనకు తెలియనిస్థితితో ఇంకో నాల్గుపేజీలు చదవగలిగింది. అందలి సంఘటనలలో సంతృప్తి — అనుభవైక వేద్యమై, ఒడలు మరచి, ఆ డైరీని తన హృదయానికి బలంగా హత్తించుకుని కన్నీటిప్రవాహంలో కొట్టుకుపోసాగింది.

అయినా శాంతి లభ్యంకాలేదు. ఫోనుదగ్గరకు పరుగెత్తింది. వెంటనే భర్తకు ఫోను చేసింది. సమాధానం నిస్పృహ, నిరాశ, ఆశాంతి కలిగించి ఆరాటాన్ని రెట్టింపచేయగా, చేయగల్గిందిలేక భర్త ఫొటోను ఒకచేతా, డైరీని మరొకచేతా హృదయంపై విడుకుని, ముద్దుల వర్షంతో ముంచెత్తించి, ఏడుస్తూ అలసి సొలసి అచేతనయై, నిదురపోయింది.

ఉంగారుగా యింటికివచ్చిన రవికి బార్లగా తెరచియున్న తలుపులు కనిపించాయి. ఒడలు జలదరించింది. ఉష స్నేహితురాలు, ఉషకుఫోనుచేస్తే జవాబు రాలేదని, రవికి ఫోనుచేసింది. హాలంతా కలయజూశాడు. ఉషగదిపైపు చూశాడు. తలుపులు ఓరగిలా వేసివున్నాయి. వంటయింట్లో కంచంలో పెట్టిన అన్నం పెట్టినట్లేవుంది. ఇవన్నీ చూసేసరికి రవికి అనుమానం భయంగామారింది. 'ఉషా!' అనిపిల్చాడు. సమాధానంలేదు. కళ్ళవెంట కన్నీరు ప్రవాహమైంది. తనకు ఫోను చేసిందట. ఎందుకూ, ఎక్కడికి వెళ్ళింది?

తనగది తలుపులు తెరిచాడు. నిశ్చేష్టుడై క్షణకాలం స్తంభీభూతుడైపోయాడు. డైరీలు టేబులుపై పరచబడివున్నాయి. మంచంపైన పడుకుని యున్న భార్యహృదయంపై చేతులక్రింద డైరీ, ఫొటో వున్నాయి. ఫొటో ఎవరిదా అని చూసేసరికి, తనదే. పరిస్థితి అర్థమై, నిద్రిస్తున్న భార్యముఖం చూచేప్పటికి హృదయం ద్రవించిపోయింది. మెల్లగా "ఉషా!" అంటూ ఆమెశిరస్సును ఒడిలో చేర్చుకుని, మునివ్రేళ్ళతో ముంగురులు సరిచేస్తూ ఉషను లేపాడు. భర్తస్పర్శతో కన్నులను బరువుగా తెరుస్తూ — నలువైపులా కలయజూచి, తనెక్కడున్నదీ గ్రహించేసరికి, ఒడలు పులకరించి ఆనందానురాగాలు పెల్లుబికిరాగా, భర్తహృదయంపై వాలిపోయి, 'క్షమించండి, క్షమిస్తారా కదూ...' అంటూ పరితప్తహృదయంతో ఏడ్చింది. రవి ఓదారుస్తున్నాడు.

"మిమ్మల్ని అర్థంచేసుకోలేకపోయాను. మానవసహజమైన అనుమానము, అసూయ మీ శ్రీదేవి పదానికి తెలుసుకోనియకుండా చేశాయి. మీకు కలిగించిన వ్యథకు కారణం చుట్టుకున్న పాపం, పశ్చాత్తాపంతో నిండిన హృదయములోనుంచి వెలువడే కన్నీటితో కడిగినా చెరగదు," అంటూ ఏడ్వసాగింది.

"ఉషా – మనప్రణయంలోని యీ ప్రళయం, మన అనురాగవల్లరీ బంధాన్ని నవ్యప్రణయంగా మార్చి, మరింత సుదృఢము చేయగలిగింది కదూ! ఆ శ్రీదేవి ఎవరో తెల్సుకున్నావు కదూ! అయితే ఏదీమరి ఆ శ్రీదేవి ముఖపద్మంలోని ఒక దరహాస చంద్రికను నాకు ప్రసాదిస్తావు కదూ!" అంటూ గాఢంగా తనహృదయానికి హత్తుకున్నాడు రవి. వెన్నెలలో తెల్లటికలువలు రెండూ చిరుకెరటాల ఊపులలో ఒకటై నిలచాయి—జీవనసరస్సు ప్రశాంతినిలయమై భాసిల్లింది.